# మనం



## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణ పేట, వనపర్తి



బుధవారం । 9 । జులై । 2025 పేజీలు: 5


## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి



నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జ్ డిసిహెచ్ఎస్ డాక్టర్ రామకృష్ణ... కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ...

2

# జర్నలిజం కీలకం

-ప్రజలను చైతన్యం చేసేది మీడియా

-ప్రజాస్వామ్యం ధర్మంగా నడవాలంటే నిర్భయంగా వాస్తవాలు తెలియజేయాలి

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు





నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, జులై 08 (మనం న్యూస్) :

ప్రజాస్వామ్య మనుగడలో జర్నలిజం పాత్ర కీలకమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన టీయూడబ్ల్యుజె-ఐజేయూ జిల్లా 4వ మహాసభల్లో అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిత్యం ప్రజలను చైతన్యం చేసేది మీడియా అని అన్నారు. ప్రజాస్వామ్యం ధర్మంగా నడవాలంటే నిర్భయంగా వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. పార్లమెంటు, శాసనసభ చట్టాలు పాస్ చేస్తే అవగాహన కల్పించేది మీడియానేనన్నారు. మీడియా ఎవ్వరికీ కొమ్ము కాయరాదన్నారు. జర్నలిస్టులకు జీతాలు కూడా లేవని, పేదరికంలో ఉన్నారన్నారు. అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు న్యాయమైన కోరికలన్నారు. కొన్ని విషయాలు జర్నలిస్టుల చేతులో ఉండవని, మంచిని మంచి, చెడును చెడు అనాలని, పాఠకులకు వాస్తవమేంటో తెలియాలన్నారు. అర్హతలేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోమన్నారు. కొల్లాపూర్లో కొందరు జర్నలిస్టులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో రాజకీయం చేస్తున్నారన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ



ఇండ్లలో మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. కొన్ని మీడియా సంస్థల యాజమాన్యాలు పార్టీలకు వంతపాడుతున్నాయని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ప్రధానమైందన్నారు. తప్పకుండా న్యాయమైన జర్నలిస్టుల సమస్యలను

-మిగతా 2లో

## మహిళా అభివృద్ధికి ప్రభుత్వం కృషి

జిల్లా కలెక్టర్



2



2

## సి.ఎం.ఆర్.డెలివరీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

# సి.ఎం.ఆర్.డెలివరీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

## రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్, 08జూన్, (మనం బ్యూరో): యాసంగి (రబీ )2024-25 సీజన్కు సంబంధించిన సి.ఎం.ఆర్ డెలివరీ వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) తన ఛాంబర్ లో రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి, రబీ 2024-25 సీజన్కు సంబంధించిన సీఎంఆర్ డెలివరీ పై సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.ఎం.ఆర్ డెలివరీ వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. మిల్లర్లు తమ మిల్లింగ్ సామర్థ్యానికి అనుగుణంగా సీఎంఆర్ డెలివరీ చేయాలని సూచించారు. లేకపోతే ధాన్యం ను సక్రమంగా పనిచేస్తున్న ఇతర మిల్లులకు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతానికి రబీ



2024-25లో 19% సీఎంఆర్ మాత్రమే డెలివరీ చేశారని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం నుండి వానకాలం (ఖరీఫ్) 2024-25 కు పొడిగింపు వచ్చిన తర్వాత మిగిలిన సీఎంఆర్ కూడా నిర్ధారిత గడువులోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారురాబోయే రోజులలో యాసంగి 2024-25కు సంబంధించి సీఎంఆర్ డెలివరీస్లో పురోగతి సాధించాలి. అన్ని మిల్లర్లు దీనిని అత్యున్నత ప్రాధాన్యతగా పరిగణించి, నిబంధనల ప్రకారం బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని,సంబంధిత పౌర సరఫరాల డి.టి.లు ప్రతిరోజూ సీఎంఆర్ డెలివరీ పురోగతిని తప్పక పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరా అధికారి గంప శ్రీనివాస్,పౌర సరఫరాల శాఖ డి.ఎం. రవి నాయక్,పౌర సరఫరాల డి టి.లు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, మిల్లర్లు పాల్గొన్నారు.

# పిఆర్ఎస్ఐ చాప్టర్ నూతన ఛైర్మన్ డాక్టర్ గిరికు ఘన సన్మానం

కల్వకుర్తి రూరల్ జూలై08 (మనం న్యూస్): పిఆర్ఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ నూతన చైర్మెన్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ గిరి తో పాటు సభ్యురాలుగా నియామకమైన ఉస్మానియా విశ్వావిద్యాలయం నుంచి పిహెచ్ డి సాధించిన డాక్టర్ ఫాతిమా రహీం,లకు మంగళవారం కల్వకుర్తి పట్టణానికి చెందిన ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ పిఆర్ఎస్ఐ సభ్యులు జర్నలిస్ట్ సిద్ధిక్, శ్రీపద్,సయ్యద్ సర్వర్,ల ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ పరిధిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం మాస్ కమ్యూనికేషన్ జర్నలిజం విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిజం మాస్ కమ్యూనికేషన్ విద్యార్థులు హమీద్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిజం కీలకం

మొదటి పేజీ తరువాయి

తీర్చేందుకు కృషి చేస్తానన్నారు.

### కత్తికంటే కలం గొప్పది : నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి

కత్తికంటే కలం గొప్పదని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. తానూ రాజకీయాల్లోకి వచ్చాక జర్నలిస్టుల విలువ తెలిసిందన్నారు. రాజకీయ నాయకులను కరెక్ట్ బాటలో నడిపిస్తారన్నారు. తాము చేసే మంచి పనులకు సహకరించాలన్నారు. జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కల్పించేలా సహకరిస్తానన్నారు.

### ప్రపంచానికి దిశానిర్దేశం జర్నలిజం : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

ప్రపంచానికి జర్నలిజం దిశానిర్దేశం చేస్తున్నదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. జర్నలిస్టులు అనుకుంటే ఏదైనా చేయగలరని, ఎంతో సేవ చేస్తున్నారన్నారు. సోషల్ మీడియా ద్వారా సమాజానికి మంచి జరుగుతుందని, కొందరు తప్పుగా వినియోగిస్తున్నారన్నారు. స్వేచ్ఛ ఉందని కొందరికి ఇబ్బందులు కల్పిస్తున్నారన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి సహకరిస్తానన్నారు. తెలంగాణ ఉద్యమంలో పదవిని వదులుకున్న గొప్ప నాయకుడు జూపల్లి కృష్ణారావు అని కొనియాడారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందిస్తామన్నారు.

### దేశంలో అగ్ర భాగాన సంఘం : రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలి



సంఘం దేశంలోనే అగ్ర భాగాన ఉన్నదని రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలి వెల్లడించారు. జర్నలిస్టులం న్యాయమైన డిమాండ్లు మాత్రమే కోరుతామన్నారు. 20 ఏళ్లకు పైగా సీనియారిటీ ఉన్నవాళ్లు ఈ సంఘంలో ఉన్నారన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నవాళ్లను సంఘం ప్రోత్సహించదన్నారు. జర్నలిస్టులను పట్టించుకున్న ప్రభుత్వాలకు సహకరిస్తామని, పట్టించుకోకుంటే ప్రభుత్వాలపై పోరాడతామన్నారు. గత ప్రభుత్వం 2016లో ఆరోగ్య పథకం తీసుకురాగా వందలాది మందికి చికిత్సలు అందాయన్నారు. 2018 తర్వాత ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో ఉచిత వైద్యం అడగడంలేదన్నారు. ఉద్యోగుల మాదిరి కొంత నగదు భాగం కల్పించైనా జర్నలిస్టులకు మంచి ఆరోగ్య పథకం ఇవ్వాలన్నారు. యాజమాన్యాలు 24 గంటలు పని చేయించుకుంటాయన్నారు. ఇండ్ల స్థలాలు ఇవ్వడంపట్ల సీఎం సానుకూలంగా ఉన్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకాశం కల్పించాలన్నారు. నమస్తే వాళ్ళు పెరుగుతారని, జర్నలిస్టులకు అంతకంటే గౌరవం దక్కదన్నారు. పిల్లల ఫీజులు కట్టలేని పరిస్థితి జర్నలిస్టులదన్నారు. ఏపీలో మాదిరిగ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాలపై నిర్ణయం తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం జర్నలిస్టులకు న్యాయం చేయాలన్నారు. చిన్న, మధ్య తరగతి పత్రికలను గత ప్రభుత్వం విస్మరించిందని, ఉర్దూ జర్నలిస్టులనూ పట్టించుకోలేదని, ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

### సంఘం ఏ పార్టీకీ అనుకూలం కాదు : కార్యదర్శి రాంనారాయణ

తమ సంఘం ఏ పార్టీకీ అనుకూలం కాదని రాష్ట్ర ప్రాధాన కార్యదర్శి రాంనారాయణ స్పష్టం చేశారు. 75 సంవత్సరాల నుంచి సంఘం పోరాడుతున్నదన్నారు. శ్రీనివాస్ రెడ్డికి సీఎం ప్రెస్ అకాడమీ ఛైర్మన్ పదవి ఇవ్వడం సంతోషకరమన్నారు. ఇండ్ల స్థలాలు, ఆరోగ్య కార్డులు ఇదిగో అదిగో అంటున్నారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు మేలు జరగాలన్నారు. అనంతరం కొత్త జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా పలుస విజయ్ గూడ్, కార్యదర్శి సురేష్ లతో పాటు కమిటీని ఎన్నుకున్నారు. కొత్త కమిటీ సభ్యులను సన్మానించారు.

# మహిళా అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్ 08జూన్, (మనం న్యూస్): మహిళలు ఆర్థికాభివృద్ధి సాధనకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు మంగళవారం జడ్చర్ల మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఎం.పి.డి. ఓ కార్యాలయం లో నిర్వహించిన మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు

మహిళా శక్తి సంబరాలు ఈ నెల 12 నుంచి 18 వరకు నియోజకవర్గ స్థాయిలో జిల్లా ఇన్చార్జి మంత్రి ,శాసన సభ్యులు సూచనలు సమన్వయంతో నిర్వహించనున్నట్లు తెలిపారు.మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం లో బాగంగా మంగళవారం జిల్లాలో అన్ని మండలం లలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇందిర మహిళా శక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు,నేడు బుధవారం గ్రామ సమాఖ్య ఆద్వర్యంలో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు

మహిళా శక్తి సంబరాలు మహిళల నైపుణ్యాలను ప్రదర్శించే అద్భుత వేదిక అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం నిర్వహణతో మహిళా సాధికారతకు దోహదపడుతుందని తెలిపారు. మండల మహిళా సమాఖ్య నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక మహిళలకు వ్యాపారాలు నిర్వహణ, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అందులో సెర్ఫ్ ఆద్వర్యంలో ఇప్పటి వరకు మహిళలు సాధించిన ప్రగతి మరియు మహిళా శక్తి కార్యక్రమంలో ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఫిష్ ఔట్ లెట్, మహిళా శక్తి, బస్సులు, సౌర శక్తి ప్లాట్లు ద్వారా విద్యుత్ సరఫరా, పెట్రోల్ బంకులు, వ్యవసాయ పనిముట్లు, పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ తయారు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతులు మొదలగు కార్యక్రమాలను మహిళల ద్వారా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల సాధికారత అన్ని సమావేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళలను చైతన్యం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి.అర్.డి. ఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్ట్‌ల సమస్యలు పరిష్కరించాలి

**సమాజంలో జర్నలిస్ట్ ల పాత్ర గొప్పది**
**చైతన్య మహిళా సంఘం**
**జిల్లా అధ్యక్షులు శ్రీదేవి**




మహబూబ్ నగర్ టౌన్, 08జులై, (మనం న్యూస్): మహబూబ్ నగర్ జిల్లాలో కేంద్రం లో 16రోజులుగా రిలే దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైనది కాదని తక్షణమే జర్నలిస్ట్ లకు ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని చైతన్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీదేవి అన్నారు. మంగళవారం టి డబ్ల్యూజె ఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లు చేస్తున్న దీక్షలకు ఆసంఘం తరుపున సంపూర్ణ మద్దత్తు తెలిపారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ నేడు జర్నలిస్ట్ లు పలు రకాల సమస్య లు అనేక సంవత్సరాలనుండి పరిష్కారం చేయని పరిస్థితి రావటం చాలా దుర్మార్గం అని ఆరోపించారు. జర్నలిస్ట్ ల సమస్యలు తో రోడ్ల పై రావటం సమాజంలో ఎవరికీ మంచి పరిణామం కాదని అన్నారు.జర్నలిస్ట్ ల కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు తరుపున న్యాయం చేసి వాళ్లకు ప్రభుత్వం అన్ని రకాలు గా ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్న కు ఉన్నట్లు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లోసీనియర్ జర్నలిస్ట్ మంగళగిరి యాదగిరి, టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బండి విజయ్ కుమార్, ఐఎఫ్డబ్ల్యూ జె జాతీయ కమిటీ సభ్యులు, ఉమా మహేశ్వర్ రావు, మోయాజ్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం డి రఫీ, పరిపూర్ణం, జిల్లా అధ్యక్షకార్యదర్శులు వాకిట అశోక్ కుమార్, మొలకల పల్లి గోపాల్, వర్కింగ్ ప్రసిడెంట్ గండీటి నరసింహ,ఎలక్ట్రనిక్ మీడియా. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పసుపుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు చింతకింది ఆనంద్, రవి,ఎంవీ రమణ, సతీష్, సుందర్ చారి, సతీష్, రాఘవేందర్, నిరంజన్,సత్య ప్రకాష్, బాల్ రాజు, కృష్ణ్య, నరసింహ, మ్యాకల శ్రీనివాస్, రామాకాంత్ రెడ్డి, సాయికుమార్, పాషా, ఖాజా మైనొద్దీన్, ఆరగిద్ద అనిల్, కన్మాన్ కల్లా. శేఖర్, కూచూర్. శేఖర్, శివ, తదితరులు జర్నలిస్ట్ లు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.



## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

మిడ్జిల్, జులై 8 (మనం న్యూస్): సార్వత్రిక సమ్మె లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జగన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కార్మికులు, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాల అమలు కోసం, పెన్షన్ 9వేల అమలు , కార్మిక వ్యతిరేక , నాలుగు లేబర్ కోడ్ లకు , పనిగంటల పెంపుదలకు , జాతీయ కార్మిక సంఘాలు ఈనెల 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా జడ్చర్లలో జరిగే సమ్మెలో సిఐటియు అనుబంధ రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు . మండల ఆశా వర్కర్స్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో పి హెచ్ సి వైద్య అధికారులు శశాంక్, చెన్నమ్మలకు సమ్మె వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

నేడు జడ్చర్ల ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో నియోజకవర్గ కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఫెడరేషన్లు, స్వచ్ఛంద సంస్థలు భారీ ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాల్సిందిగా వారు మాట్లాడారు. నాయకులు మధు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు చంద్రకళ , శోభారాణి, రాధిక ,విజయలక్ష్మి, సుజాత , స్వర్ణలత , కవిత , యాదమ్మ , సునీత , స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.అర్.ప్రభుత్వ డిగ్రీ కలశాలలో తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**టీచర్ గా మారిన జిల్లా కలెక్టర్**
**విద్యార్థుల తో మాటామంతి**
**విద్యార్థులలో స్థైర్యాన్ని నింపిన కలెక్టర్**
**గార్డెన్ కు చేయూత నిస్తాం**
**గార్డెన్ నిర్వహణ అద్భుతం**
**పరిశోధనలకు ఊతం**

మహబూబ్ నగర్, 08జూన్, (మనం బ్యూరో): జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం జడ్చర్ల లోని డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను సందర్శించారు. వీరికి కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా. నర్మద స్వాగతం పలికారు. కళాశాల సెమినార్ హాల్ లో నిర్వహిస్తున్న బి ఎల్ ఓ ట్రైనింగ్ ను సందర్శించిన కలెక్టర్ అనంతరం డిగ్రీ తృతీయ సంవత్సరం బిజడ్ సీ తరగతి గదిలోకి ప్రవేశించి కాసేపు అధ్యాపకురాలిగా మారారు. విద్యార్థుల ను పలు అంశాలపై ప్రశ్నలగిడి సమాధానాలు రాబట్టారు. అనంతరం విద్యార్థులకు స్వీయ క్రమశిక్షణ, స్వయం ఉపాధి, అనుకున్న విజయాలను ఎలా చేరుకోవాలి అనే అంశాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించారు. విద్యార్థుల కు అవసరమైన కంప్యూటర్ లాబ్, స్వయం రక్షణ కోసం కరాటే లాంటి విద్యలు, పోటీ పరీక్షలు ముఖ్యంగా సివిల్స్, గ్రూప్స్ ప్రిపరేషన్ కు కావలసిన వసతులను ఏర్పాటు చేస్తామని అదేవిధంగా విద్యార్థుల కు డ్రైవింగ్ నేర్చుకోవడానికి అవకాశం కల్పిస్తామని తెలియజేశారు.

అనంతరం కళాశాలలో ని తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను సందర్శించారు. మొదటగా గార్డెన్ కు అనుబంధం గా ఉన్న జీవవైవిధ్య పరిరక్షణ మరియు విద్యాకేంద్రం ను సందర్శించారు. కలెక్టర్ కి గార్డెన్ సమన్వయకర్త డా. సదాశివయ్య మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం అక్కడ నిల్వజేసిన ఇటీవల రక్షించిన పాములను చూశారు. అక్కడ భద్రపరచిన అతిపెద్ద జెర్రిపోతు కుబుసాన్ని చూసి ఆనందపడ్డారు. వీటి గురించి సదాశివయ్య ను ఆడిగి తెలుసుకున్నారు. తరువాత బొటానికల్ గార్డెన్ లో వివిధ విభాగాలను పరిశీలించి మొక్కను నాటి నీరు పోశారు. గార్డెన్ ఏర్పాటు చేసిన తీరును అభివృద్ధి చేస్తున్న సదాశివయ్య ను అభినందించారు. గార్డెన్ కి కావలసిన సహాయ సహకారాలు చేస్తామని తెలిపారు. గార్డెన్ లో దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్న నెట్ హౌస్ లను, ఆర్కిడ్ హౌస్, కాక్టస్ హౌస్ లను చూసి కలెక్టరేట్ ఆవరణలో ఇలాంటివి ఏర్పాటు చేయాలని సదాశివయ్య కు సూచించారు. విద్యార్థులను పరిశోధనల వైపు మళ్లించాలని అధ్యాపకులకు సూచించారు. కలెక్టర్ కి గార్డెన్ లో పండిన స్టార్ ఫ్రూట్స్ ను గార్డెన్ సమన్వయకర్త మరియు ఇంచార్జి ప్రిన్సిపాల్ డా. నర్మద బహుమానం గా అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సి6 డా. నర్మద, అధ్యాపకులు డా. సదాశివయ్య, రాఘవేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, రాజేశ్వరి, వెంకట్ రెడ్డి, రజని తదితరులు ఉన్నారు.







## భవిత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

జడ్చర్ల, 08జూన్, (మనం న్యూస్): జడ్చర్ల పట్టణంలోని భవిత పాఠ శాలను మంగళవారం కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మిక తనిఖీ చేశారు. ఐఈ ఆర్పీ టీచర్లు విజయలక్ష్మి, సునితలను భవితలో జరిగే స్పీచ్ థెరపీ,ప్రత్యేక విద్య,లివింగ్ థింగ్స్ టీ ఎల్ ఎం, పిజియో థెరపీ గురించి అడిగి వివరంగా తెలుసు కున్నారు. ఈ రోజు జరిగిన ఫిజియోథెరపి గురించి పిజియోథెరపిస్టును, పిల్లల తల్లిదండ్రులను భవితలో జరిగే కార్యక్రమాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమములో ఎం ఈ. ఓ.మంజుల, తహసీల్దార్ నర్సింగ రావు ,తదితరులు ఉన్నారు

## టీయూడబ్ల్యూజె ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా వెంకటస్వామి

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, జూలై 08 (మనం న్యూస్) :
జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన 4వ జిల్లా మహాసభల్లో ఎలక్ట్రానిక్ మీడియా విభాగం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా పీ.వెంకటస్వామి(ఏబీఎన్ టీవీ) ఎన్నికయ్యారు. ఆయనతో పాటు ఉపాధ్యక్షులుగా రాఘవేంద్ర (బిగ్ టీవీ), చాంద్ పాషా(10 టీవీ), భరత్ (రాజ్ న్యూస్), తాహెర్ (ఎన్ టీవీ) , ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ (వీ 6), సతీష్ (ప్రైమ్ 9), పీ.పర్శ రాములు(4 సైట్ న్యూస్), జాయింట్ సెక్రెటరీగా ఆర్.భరత్(ఫోకస్ టీవీ), కోశాధికారిగా కేశవులు (టీ న్యూస్), సభ్యుడుగా తారకేష్ గౌడ్ ఎన్నికయ్యారు. కొత్త కార్యవర్గాన్ని రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్యామ్ సుందర్, జిల్లా కన్వీనర్ రాములు నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






## డంపింగ్ యార్డ్ మూలంగా ఆరోగ్య భయం బాలానగర్ గ్రామస్తుల ర్యాలీ

బాలానగర్ జులై 8 (మనం న్యూస్): బాలానగర్ మండల కేంద్రానికి చేరువలో ఉన్న డంపింగ్ యార్డ్ ను గ్రామానికి దూరంగా తరలించాలని బాలానగర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ర్యాలీగా వచ్చి ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. డంపింగ్ యార్డ్ గ్రామానికి దగ్గరలో ఉండటం వల్ల దాని నుంచి వచ్చే దుర్వాసన భరించలేకపోతున్నామని వారు తెలిపారు. డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే వ్యర్థాలు, విష వాయువుల నుంచి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, డంపింగ్ యార్డ్ ను గ్రామానికి దూరంగా తరలించి, ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మధు, ప్రధాన కార్యదర్శి కరాటే రవి, దినేష్, శ్రీను, చంటి, పెద్ద ఎత్తున యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సామాజిక భద్రత పథకాలపై, బ్యాంక్ రుణ ఉత్పత్తులపై అవగాహన సదస్సు

హన్వాడ మండలం,జూలై 8, (మనం న్యూస్):తెలంగాణ గ్రామీణ బ్యాంక్, వేపూర్ శాఖ ఆధ్వర్యంలో సామాజిక భద్రత పథకాలు మరియు బ్యాంక్ రుణ ఉత్పత్తులపై అవగాహన సదస్సు లింగుపల్లి గ్రామంలో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ మహబూబ్నగర్ చీఫ్ మేనేజర్ శ్రీ కె.వి. ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేపూర్ శాఖ మేనేజర్ శ్రీ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ముఖ్యఅధికారులు.శ్రీ ఏ. రవి కుమార్, ఏఎంహెచ్ ప్రాసెసింగ్ ఆఫీసర్ శ్రీ సురేష్, ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలర్ శ్రీ బి. భాస్కర్ సురేష్, ఫీల్ ఆఫీసర్.ఈ కార్యక్రమంలో ప్రజలకు వివరణ ఇచ్చిన ముఖ్య అంశాలు. ప్రధాన్ మంత్రి జనధన్ యోజన,జీరో బాలెన్స్ అకౌంట్లు, రూపే కార్డులు, బీమా లాభాలుసామాజిక భద్రత పథకాలు:ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన,ప్రధాన్ మంత్రి సురక్ష బీమా యోజన,అటల్ పెన్షన్ యోజన,రుణ పథకాలు.ప్రధాన్ మంత్రి ముద్రా యోజన.చిన్న వ్యాపారుల కోసం అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్, వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధి కోసం ప్రధాన్ మంత్రి సూర్యఘర్ యోజన, రూఫ్టాప్ సోలార్ ప్యానెల్స్ పై ప్రభుత్వ సహాయం.బ్యాంక్ అధికారులు పథకాల అర్హతలు, దరఖాస్తు విధానం, ప్రయోజనాలు మరియు రీపేమెంట్ షరతులపై ప్రజలకు సరళమైన భాషలో వివరించారు. ప్రశ్నోత్తరాల ద్వారా గ్రామస్తులు తాము ఎదుర్కొంటున్న సందేహాలను క్లియర్ చేసుకున్నారు.గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని స్వాగతించగా, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని అభ్యర్థించారు.

# బి.ఎల్.ఓల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

జడ్చర్ల,జులై 8, (మనం న్యూస్): ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం లో భాగంగా ఆరోగ్యకరమైన,తప్పులు లేని శుద్దీకరణ ఓటర్ జాబితా చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.మంగళవారం జడ్చర్ల మండల కేంద్రం లో బి.అర్.అర్.డిగ్రీ కళాశాలలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ అధికారులకు,సూపర్ వైజర్లకు జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జడ్చర్ల నియోజకవర్గానికి సంబంధించి ఈ నెల 3 నుండి 11 వరకు బి.ఎల్. ఓ.లకు, సూపర్ వైజర్ లకు శిక్షణ నిర్వహించేందుకు షెడ్యూల్ రూపొందించి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఈ శిక్షణ లో బాగంగా జడ్చర్ల మండలం కు చెందిన బి.ఎల్. ఓ లు, సూపర్ వైజర్ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి, ఓటర్ల వివరాలను పరిశీలించాలని, ఓటర్ జాబితా లో నమోదు,మార్పులు, చేర్పులపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు అర్హులైన ఓటర్ లు ఓటర్ జాబితా లో నమోదు ,మార్పులు,చేర్పులకు ఫారం 6, 7,8 నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటు హక్కు నమోదుచేసుకునేలా అవగాహనా కలిపించాలన్నారు. ఓటర్ జాబితాలో అవసరమైన చో పాత ఫోటోలు




తొలగించి, ఓటర్ల కు సంబంధించిన నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. పేర్లలో తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆరోగ్యకరమైన,శుద్దీకరణ జాబితా ను సవరించాలన్నారు. ఫారం 6 ద్వారా కొత్త ఓటర్లు నమోదు చేయాలని,కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. మరణించిన వారి పేర్లను తొలగించేందుకు నిబంధనలు పాటించి ఫారం 7 ద్వారా తొలగించాలని, మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు. చేర్పులు , పేరు మార్పుల కొరకు ఫారం 8 వినియోగించాల న్నారు. తల్లి దండ్రులు 18 సంవత్సరం లు నిండిన తమ సంతానం కు ఓటర్ జాబితా లో నమోదు చేసి ఓటర్ గుర్తింపు కార్డు వచ్చేలా తమ వంతుగా గిఫ్ట్ గా అంద చేయాలని అనరీ ఈ శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ నర్సింగ రావు,ఎన్నికల డి.టి.మహబూబ్ అలీ,డి.టి.కిశోర్ బూత్ లెవెల్ అధికారులు, పాల్గొన్నారు

## జమ్మిస్తాపూర్ స్వేరోస్ గ్రామ అధ్యక్షులుగా వాడాల సైదులు

తెలకపల్లి ,జులై 8 (మనం న్యూస్): మండలం జమ్మిస్తాపూర్ గ్రామంలో నాగర్ కర్నూల్ అసెంబ్లీ స్వేరోస్ ప్రధాన కార్యదర్శి బొంగం వీరస్వామి ఆధ్వర్యంలో జమ్మిస్తాపూర్ స్వేరోస్ గ్రామ కమిటీ ఎన్నికను నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలను జ్ఞానం వైపు నడిపించే విధంగా స్వేరోస్ నెట్వర్క్ ముందంజలో ఉంటుందని తెలియజేశారు .సమాజంలో పేదరికాన్ని తరిమికొట్టి, ఆర్థికవంతులుగా చేయడమే స్వేరోస్ ప్రధాన లక్ష్యం అని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ స్వేరోస్ నెట్వర్క్ లో చేరాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం జమ్మిస్తాపూర్ స్వేరోస్ గ్రామ అధ్యక్షులుగా వాడాల సైదులు, ప్రధాన కార్యదర్శిగా గుద్దటి గోపాల్, ఉపాధ్యక్షులుగా బొంగం చరణ్, కోశాధికారిగా తిరుపతయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాలస్వామి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## పోగొట్టుకున్న ల్యాప్ ట్యాప్‌ను బాధితునికి అప్పగించిన పోలీసులు



కల్వకుర్తి రూరల్ జూలై08 (మనం న్యూస్): కల్వకుర్తి పట్టణానికి చెందిన సిమ్కో కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ యజమాని బల్వంత్ రెడ్డి ఇటీవల తన ల్యాబ్ ట్యాప్ పోగొట్టుకొని కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.పోలీస్ స్టేషన్ క్రైమ్ పార్టీ కానిస్టేబుల్స్ చిరంజీవి,నజీర్,లు సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేపట్టి పోగొట్టుకుపోయిన ల్యాప్ ట్యాప్ ను గుర్తించి ఎస్ఐ మాధవరెడ్డికు అప్పగించారు. మంగళవారం స్థానిక ఎస్ఐ మాధవరెడ్డి పోలీస్ స్టేషన్ లో బాధితుడు బల్వంత్ రెడ్డికు ల్యాప్ ట్యాప్ ను అందజేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకుపోయిన ల్యాప్ ట్యాప్ ను గుర్తించిన క్రైమ్ పార్టీ కానిస్టేబుల్స్ చిరంజీవి, నజీర్ లను ఈ సందర్భంగా ఎస్ఐ మాధవరెడ్డి అభినందించారు.

## మృతుడి కుటుంబానికి ద్యాప నిఖిల్ రెడ్డి ఆర్థిక చేయూత



ఊర్కొండ జూలై08(మనం న్యూస్): ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మాడ్గుల రాజు ఇటీవల మరణించాడు.గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మండలంలోని మాధారం గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం తన వ్యక్తిగత ఆర్థిక సహాయంగా మృతుని కుటుంబానికి 5000/- వేల రూపాయల నగదును కాంగ్రెస్ యువ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధురెడ్డి,కృష్ణ, అంజి,శివారెడ్డి,ప్రశాంత్, చంద్రయ్య,ఆంజనేయులు, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

## నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జీ డిసిహెచ్ఎస్ డాక్టర్ రామకృష్ణ...

## కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ...

కల్వకుర్తి జూలై08(మనం న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యులు వైద్య సేవలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జీ డిసిహెచ్ఎస్ డాక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు.మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిను జిల్లా ఇంచార్జీ డిసిహెచ్ఎస్ డాక్టర్ రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జర్పుల శివరాంతో పాటు వైద్యులతో కలిసి జిల్లా ఇంచార్జీ డిసిహెచ్ఎస్ డాక్టర్ రామకృష్ణ ఆసుపత్రిలోని అన్ని విభాగాల వార్డులను పరిశీలించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై రోగులతో మాట్లాడారు. అనంతరం ఆయన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జర్పుల శివరాం అధ్యక్షతన వైద్యులతో సమావేశమై మాట్లాడుతూ వైద్యులు సకాలంలో విధులకు హాజరై ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగుల వద్ద లేదా కాన్పుల కోసం వచ్చే గర్భిణీల దగ్గర కానీ సిబ్బంది ఎవరైనా డబ్బులు తీసుకుంటున్నట్టు తన దృష్టికి వస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవల కోసం రిఫరల్ ప్రోటోకాల్ ప్రకారమే ఇతర ఆసుపత్రికి రెఫర్ చేయాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైద్య సేవలలో ముందంజలో కొనసాగుతున్న కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి పేరును అలాగే కొనసాగించే విధంగా వైద్యులు సిబ్బంది కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు యశోదబాయి, వసంతదేవి,విజయ్ కుమార్, షకీల్,పాండురంగ,ఉదయ్, స్వప్న,శిరీష,లతో పాటు నర్సింగ్ సూపరిండెంట్ శిరోమణి,సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ బాలమణి,జాయ్ మెర్సి,సునీత,సిబ్బంది పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్ టౌన్, 08జూన్, (మనం న్యూస్): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు మంగళవారం జడ్చర్ల మండలం ఎం.పి.డి. ఓ కార్యాలయం ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమం లో బాగంగా కలెక్టర్ మొక్క నాటారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన మకోత్సవం కార్యక్రమం లో వర్షాకాలం లో జిల్లాలో ఆయా శాఖలు లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని సూచించారు. ఈ.జి. యస్.కింద మొక్కలు నాటి నూరు లక్ష్యం నాటాలని అన్నారు .ఈ కార్యక్రమం లో డి.అర్.డి. ఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు





# రేషన్ కార్డుదారులు ఈ కేవైసీ తప్పనిసరి

మిడ్జిల్ జులై 8 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటికి రేషన్ మరియు ఇతర నిత్యావసర సరుకులను సరఫరా చేయడంలో పారదర్శకతను పెంచే లక్ష్యంతో ఈ కేవైసీ ప్రక్రియను ప్రారంభించిందినీ తాసిల్దార్ పులి రాజు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలో నేటి వరకు 74% ఈ కేవైసీ పూర్తయిందని తెలిపారు. ఈ కేవైసీ చేయించుకొని వారికి వచ్చే నెల నుండి రేషన్ బియ్యం పొందేందుకు అవకాశం ఉండదని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులంతా తప్పకుండా ఈ కేవైసీ ప్రక్రియను త్వరగా చేయించుకోవాలని తెలిపారు. రేషన్ పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు .